క్లుప్తంగా

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించండి



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న డీఎస్పీ

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్) : రేణిగుంట మండలం గాజుల మండ్యం పోలీస్ స్టేషన్ కూడలిలో బుధవారం డీఎస్పీ శ్రీనివాసరావు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రయాణికులతో గౌరవంగా నడుచుకోవాలని, అమర్యాదగా ప్రవర్తించినట్లు తమ దృష్టికి వస్తే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఆటో డ్రైవర్ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.

మహాకుంభాభిషేక ఉత్సవాలు ప్రారంభం



అంకురార్పణ కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు

నాగలాపురం: స్థానిక ధర్మరాజుల గుడివీధిలోని ద్రౌపది అమ్మవారి ఆలయంలో బుధవారం మహాకుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మహా కుంభాభిషేక సందేశాన్ని అష్టదిక్పాలకులకు అందిస్తూ అంకురార్పణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

ఫారం పాండ్లతో లాభదాయకం



సీసీ రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న పీడీ

ఏర్పేడు(రేణిగుంట) : రైతులు తమ పంట పొలాల్లో ఉపాధి పథకం ద్వారా ఫారం పాండ్లు తవ్వుకోవటం ద్వారా పెట్టుబడి ఆదా చేసుకోవచ్చని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. ఏర్పేడు మండలం పంగూరు పంచాయతీలో బుధవారం ఫారం పాండ్ పనులను తనిఖీ చేశారు. ఫారంపాండ్లలో చేపల పెంపకంతో అదనపు ఆదాయ ప్రయోజనాలు సమకూరే అవకాశం ఉందన్నారు. అనంతరం సిమెంట్ రోడ్డు పనులను క్వాలిటీ కంట్రోల్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్ ఇంజినీర్ లక్ష్మీనరసింహ, ఏపీవోలు చంద్రశేఖర్‌రాజు, అవిలాల దేవరి, పీఆర్ ఏఈ రవితేజ, రాఘవేంద్ర రావు, సురేష్ నాయుడు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్, జూనియర్ ఇంజినీర్ బాలాజీ రావ్ పాల్గొన్నారు.

సంతలో అవస్థలు



ఇరుకు రోడ్డులో వారపు సంత

నాగలాపురం : మండల కేంద్రంలో ప్రతి బుధవారం వారపు సంత జరుగుతుంది. సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారు. ప్రస్తుతం వారపు సంతను స్థానిక పోలీసు క్వార్టర్ భవనాల ఎదురుగా ఉన్న ఇరుకైన రోడ్డుపై నిర్వహించారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు పెట్టడంతో నడిచి వెళ్లడానికి కూడా వీలులేకుండా మారింది. విక్రయదారులతో పాటు కొనుగోలు దారులు తీవ్ర అవస్థలు పడ్డారు.

ఉచిత టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

నాగలాపురం : మండలంలోని మహిళలకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ వెంకటరత్నమ్మ తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల కమ్మ, కాపు, ఈబీసీ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, సామాజిక వర్గ మహిళలందరూ అర్హులని తెలిపారు. కోర్సు కాల పరిమితి 45/60/90 రోజులు ఉంటుందన్నారు. ఉచితంగా కుట్టుమిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న మహిళలు 15వ తేదీ లోపు వార్డు సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

నోటీస్ బోర్డు

నేడు ఊంజల్‌సేవ

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల ఊంజల్‌సేవ గురువారం నిర్వహిస్తున్నట్లు ఈఓ బాపిరెడ్డి తెలిపారు. పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 7.30 గంటలకు స్వామి అమ్మవార్లను అలంకార మండపం నుంచి ఊంజల్‌సేవ మండపం వద్ద సేవలు నిర్వహిస్తారని తెలిపారు. – శ్రీకాళహస్తి

సత్యవేదు : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నాగలాపురం : వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు



బుచ్చినాయుడుకండ్రిగ : కేక్ కట్ చేస్తున్న మణినాయుడు



ఊరూరా ఆవిర్భావ సంబురం



నారాయణవనం : పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

- వైభవంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు
- కదలివచ్చిన పార్టీ శ్రేణులు
- వైఎస్సార్‌కు ఘన నివాళి
- పల్లెల్లో పండుగ వాతావరణం

శ్రీకాళహస్తి : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ 15వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచారు. తారక శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ రోజు నిరుపేదల పండగ దినం అన్నారు. జగన్మోహన్ రెడ్డి పార్టీని ప్రారంభించి 15వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా శ్రీకాళహస్తి వైఎస్సార్‌సీపీ శ్రేణులు కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వయ్యాల సుధాకర్ రెడ్డి, కంట ఉదయ్ కుమార్, బాల్ శెట్టి చంద్ర శేఖర్, శ్రీవారి సురేష్, సాధన మున్నా, రాయల్ బుల్లెట్ జయ శ్యామ్, డాక్టర్ శంకర్, కొత్త పార్టీ శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరు హరినాథ్ నాయుడు, ఫరీద్, ఫాజల్, చింతామణి ఏనాదయ్య, పసల సుమతమ్మ, షర్మిల ఠాగూర్, పసల సురేష్, రఘు, రంగయ్య, ఆరిఫ్, రవి, గుణ, శంకరయ్య, బాబు, చెంచయ్య నాయుడు, వరప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

విలువలు, విశ్వసనీయతే వైఎస్సార్‌సీపీ ఊపిరి

వరదయ్యపాళెం : విలువలు, విశ్వసనీయతే ఊపిరిగా 15 ఏళ్ల కిందట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకుందని పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వరదయ్యపాళెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. అయిదేళ్ల ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ జనరంజక పాలనతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాలకు సంక్షేమ ప్రభుత్వాన్ని అందజేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిన్నా, నియోజకవర్గ బూత్ కమిటీ, యువత, ఎస్సీ సెల్, పంచాయతీరాజ్, రైతు విభాగం, ప్రచార కమిటీ అధ్యక్షుడు బందిల సురేష్, వినోద్ యాదవ్, దుడ్డు వేణు, గిరిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, శివా యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, దేవాంగ కార్పొరేషన్ కమిటీ మాజీ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, మాజీ సర్పంచ్ కవిత, సోషల్ మీడియా కో–కన్వీనర్ శోభన్ యాదవ్, నాయకులు చిలమత్తూరు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి : పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు



సత్యవేదు : వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసిన పార్టీ నాయకులు , కార్యకర్తలు



నారాయణవనం : వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నేతలు

సత్యవేడు : పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి సంక్షేమ పథకాలు అందించడమే కాక అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సత్యవేడులో వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆ పార్టీ నాయకులు ఎగురవేశారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నిరంజన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సోమశేఖర్, మస్తానీ, రమేష్, శ్రీధర్ రెడ్డి, రవిరెడ్డి, ఎంపీ రవి, ఆనందరెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పళణి, రాబిన్, మునివేలు, పునిదకుమార్, రాము, దయాళన్, సుధాకర్‌రాజు, మునివేలు, కృష్ణయ్య పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం : వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని టవర్ క్లాక్ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి మండల అధ్యక్షుడు అపరంజిరాజు, సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో మండలంలోని నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. 2029లో మళ్లీ అధికారంలోకి వచ్చి ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలు అందించాలని ఆ దేవుడి ఆశీస్సులు వైఎస్ జగన్‌కు ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మహేష్ రెడ్డి, శ్యామ్, జగదీష్ రెడ్డి, మోహన్ మొదలియార్, కులశేఖర్ రెడ్డి, సునీత, ఆనందయ్య, షాబుద్దీన్, మురళి రెడ్డి, చిరంజీవి, దేశప్పన్, దేశన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో సంక్షేమం, అభివృద్ధి

బుచ్చినాయుడుకండ్రిగ : వైఎస్సార్‌సీపీ హయాంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొనతనేని మణినాయుడు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కన్వీనర్ మణినాయుడు ఆధ్వర్యంలో బుధవారం బుచ్చినాయుడుకండ్రిగలోని బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, ఉగ్గుమూడి గురునాథం, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, గురవయ్య, దేవదాసురెడ్డి, కోటేశ్వరరావు, ప్రసాద్, సంజీవయ్య, వెంకటేష్, శివయ్య, అమలింగయ్య, జయచంద్రనాయుడు, పరంధామయ్య, కత్తి సురేష్, హరి, రాజశేఖర్, హేమంత్, సర్పంచ్ వెంకటమ్మ, కిరణ్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రజల కోసమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

నారాయణవనం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం వారి గొంతుకై పోరాడుతుందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. బైపాస్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామ చావిడి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ.. నమ్మకాన్ని వమ్ము చేసి, రాష్ట్ర ప్రజలను నయవంచన చేస్తున్న కూటమి ప్రభుత్వం విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, రాష్ట్ర వాణిజ్య విభాగ సంయుక్త కార్యదర్శి అన్నాదొరై, జిల్లా క్రియాశీల కార్యదర్శి రాకేష్ కిరణ్, వైస్ ఎంపీపీ శివశంకర్, సర్పంచ్‌లు సాయి రవి, సుబ్రమణ్యంరెడ్డి, తుంబూరు నాగూరు, మురళి, తిరువట్యం నాగూరు, ముఖ్య నాయకులు గురుస్వామి, హేమచంద్రారెడ్డి, దొరైరాజ్, సుబ్రమణ్యం యాదవ్, నీలి సుబ్రమణ్యం, పీజీ బాబు, అశోక్, ఏలుమలై, మూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వరదయ్యపాళెం : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆందోళన



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న హరనాథ్‌రెడ్డి

బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలోని కనమనంబేడు దళితులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభించి, ఇంటి స్థలాలు కోసం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనమనంబేడు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 252, 253, 254లోని ప్రభుత్వ భూమిని ఇవ్వాలన్నారు. స్థానికేతురుడైన బత్తెయ్యనాయుడు 1.75 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేశారని ఆరోపించారు. బత్తెయ్యనాయుడు భూ ఆక్రమణను అడ్డుకున్న 10 మంది దళితులపై అక్రమ కేసులు పెట్టడం భూకబ్జాదారులకు అధికారులు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. తక్షణమే దళితులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సుబ్రమణ్యంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజు , మండల కార్యదర్శి కత్తిధర్మయ్య, దళితులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



గాయపడిన గురవయ్య

శ్రీకాళహస్తి : రోడ్డు ప్రమాదంలో గురవయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తొట్టంబేడు మండలం కొమ్మనగుంటకు చెందిన గురవయ్య ఇటీవల శివమాల స్వీకరించాడు. అందులో భాగంగా బుధవారం ఉదయం సింగమాలలోని శివాలయాన్ని దర్శించుకునేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. చిన్నసింగమాల అండర్‌పాస్ వంతెన కింద వెళుతుండగా ఎదురుగా వస్తున్న మినీ వ్యాన్ ఢీకొంది. ఈ ఘటనలో గురవయ్యకాలికి తీవ్రగాయమైంది. స్థానికులు చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. శ్రీకాళహస్తి రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిమ్మ చీకటిలో ప్రధాన కూడలి



చిమ్మ చీకటిగా మర్రిగుంట సర్కిల్ ఏరియా

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్) : నిత్యం అనేక ప్రమాదాలు సంభవిస్తూ.. అనేక మంది ప్రాణా లు పోతున్నా పట్టించుకోకుండా సర్కిల్లో లైట్లు వేయకపోవడంతో అంధకారం అలుముకొంది. నాయుడుపేట–పూతలపట్టు ప్రధాన రహదారి రేణిగుంట మండలం మర్రిగుంట నూతన సర్కిల్లో అనేక ప్రమాదాలు సంభవించాయి. అలాంటి ప్రమాదకరమైన సర్కిల్‌ను నేషనల్ హైవే అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారు. రాత్రి సమయంలో లైట్లు వేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు, స్థానికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల మరో ప్రమాదం జరగకముందే లైట్లు వేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సారాకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

నారాయణవనం : నాటు సారాతో సంభవించే దుష్పభావాలను వివరిస్తూ ఎక్సైజ్ , ప్రొహిబిషన్ అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం సాయంత్రం మండలంలోని భీమునిచెరువులో నిర్వహించిన సమావేశంలో ఎక్సైజ్ సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ.. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గతంలో నాటుసారాను తయారు చేసి విక్రయించే గ్రామాలను గుర్తించి భవిష్యత్తులో నాటు సారా జోలికి పోకుండా చైతన్యం తీసుకొస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు భర్తలను, పిల్లలను కట్టడి చేయడంతో సారా తయారీ, విక్రయాలను పూర్తిగా అరికట్టవచ్చని సూచించారు. అనంతరం ఇంటింటా సిబ్బంది వెళ్లి నాటు సారాకు దూరంగా ఉంటే దశల వారీగా పాత కేసులను మాఫీ చేయిస్తామని, చదువుకున్న యువతకు శ్రీ సిటీలో కొలువులు ఇప్పిస్తామని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ అంజాద్ బాషా , ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న రాస్ జాయింట్ సెక్రటరీ

ఏర్పేడు (రేణిగుంట) : ఏర్పేడు మండలం పాపానాయుడుపేట రాస్ మహిళా భారతి, మహిళా పొదుపు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. రాస్ జాయింట్ సెక్రటరీ మమత మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక, రాజకీయ, సామాజికంగా మహిళలు పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతికి వ్యక్తిత్వ వికాసానికి శిక్షణలు, చేతి వృత్తుల శిక్షణలు, సంఘాల ద్వారా ఆర్థిక క్రమశిక్షణ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వృద్ధులకు చేతి కర్రలు, వాకర్ ట్రైపాడ్లు, దుప్పట్లు, ట్రై సైకిళ్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బ్యూటీషియన్ శిక్షణ పొందిన 20 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పాపానాయుడుపేట బ్రాంచి యూనియన్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఏఎస్‌ఐ గిరిజ, రాస్ రాష్ట్ర ఈసీ సభ్యులు రాజశేఖర్ నాయుడు, వేణుగోపాల్ చౌదరి, రాస్ ప్రాజెక్టు అధికారి బాలాజీరెడ్డి, అన్నాదొరై, కవిత, వెంకట్ కుమార్, ముని పార్థసారథి పాల్గొన్నారు.

నాలుగు మాసాల్లో భవన నిర్మాణం



భూమి పూజలో కంపెనీ ఎండీ హాజీకచోకాసేన్ తదితరులు

సత్యవేడు : ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల హాస్టల్ అదనపు గదుల నిర్మాణానికి ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్ కంపెనీ ఎండీ హాజీకచోకాసేన్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిణి జోష్నతో కలసి బుధవారం భూమిపూజ చేశారు. కంపెనీ రూ.52 లక్షలు సీఎస్ఆర్ నిధులను హాస్టల్ అదనపు గదుల నిర్మాణానికి కేటాయించింది. బీసీ హాస్టల్‌లో శిథిల భవనంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల, ఇంటర్ కళాశాల విద్యార్థులు 98 మందికి నూతన భవన వసతి కలగనుంది. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. నాలుగు నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. రానున్న విద్యా సంవత్స రానికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ డబ్ల్యూఓ కృష్ణయ్య, ఎంఈఓ రవి, హాస్టల్ వార్డెన్‌లు గంగాధర్ జయకుమారి, రామయ్య, కంపెనీ సిబ్బంది, స్థానిక అధికారులు పాల్గొన్నారు.